**గౌరవనీయమైన న్యాయమూర్తి డాక్టర్ బి. శివ శంకర రావు**

**ఎమ్.ఎ.సి.ఎమ్.ఎ.నెంబరు.191/2005**

**తీర్పు:**

మోటార్ ఏక్సిడెంట్స్ క్లైయిమ్స్ ట్రిబ్యునల్ గౌరవ అధ్యక్షుడు-కమ్-రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి- కం-16 వ అదనపు చీఫ్ జడ్జి, హైదరాబాద్, (క్లుప్తంగా "ట్రిబ్యునల్") రూ.1,00,000/- (లక్షా రూపాయలు మాత్రమే క్లెయిమ్)కు *విరుద్ధముగా, తేది.17-09-2004* ఎమ్.వి.ఓ.పి.నెంబరు. 337/2003 నందు రూ.8,100/-( ఎనిమిది వేల వంద రూపాయలు )పరిహారము ఉత్తర్వు/అవార్డు వలన, వ్యధితుడైన గాయపడిన/క్లైయిమ్ దారుడు, మోటార్ వాహన ఏక్సిడెంట్స్ చట్టము, 1988, సెక్షన్166 (క్లుప్తంగా "చట్టము") క్రింద క్లైయిమ్ పిటిషనులో పరిహారము పెంపును ప్రార్థించుచూ, ఈ అప్పీలును దాఖలు చేసెను.

2. అప్పీలుదారుని గౌరవ న్యాయవాది శ్రీ. సి.విక్రమ్ చంద్ర, మరియు రెండవ ప్రతివాది-యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ గౌరవ స్టాండింగ్ కౌన్సిల్ శ్రీ నరేష్ బైరపనేని వాదనలు వినుట జరిగినది.మొదటి ప్రతివాది- అరోరా పౌల్ట్రీ ప్రాడెక్ట్స్ లిమిటెడుకు విరుద్ధముగా గైర్హాజరీ వలన, అప్పీలు కొట్టి వేయబడినది.ఈ విషయంలో, క్లెయిమెంటు అప్పీలులో, నేరవాహన యజమాని గైర్హాజరీలో, ఇన్సూరెన్స్ కంపెనీ యొక్క చట్టబద్ధమైనభాద్యతను పరిష్కరించ **వచ్చునని, పేరా**

**12లో,ద్విసభ్య ధర్మసనము,ఎమ్.చక్రధర**[1] **రావు** మరియు వై.బాబూ రావు1 లోనూ, మరియు నిర్వహించబడునని న్యూ ఇండియా అస్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ మరియు హరిజన బాబక్క2 లో చట్టపరమైన భాద్యతను నిర్ధేసించుటలో, అప్పీలు దశలో యజమాని హాజరీ అవసరం లేదని నిర్ణయించినది.దీనికి ఆమోదము తెలుపుతూ జి.అరవింద్ కుమార్ మరియు ఎమ్.డి. సాదత్3 అలిలో పేర్కొనబడినది. అందువలన, వాహన యజమాని, భీమా సంస్థతోపాటు సహ **ప్రతివాదిగా భీమా సంస్థకు వ్యతిరేకంగా, చేర్చకుండా అప్పీలు నిర్వహించబడదను వాదన**[2] నిలువజాలదు మరియు తద్వారా అప్పీలును విచారణకు స్వీకరించ వచ్చును.అప్పీలు లో సౌలభ్యం కోసం పార్టీలను ట్రిబ్యునల్ ముందు చూపించిన క్రమములోనే ఇక ముందు కూడా సూచించబడుదురు. [3]

*3.* ట్రిబ్యునల్ అవార్డు చట్టానికి, సాక్ష్యం యొక్క బలిమికి, మరియు కేసు యొక్క సంభావ్యతలకు వ్యతిరేకమని, పరిహారము యొక్క పరిమాణముపై తప్పుడు ముగింపుకు వచ్చుటలో తను పొరపాటు చేసినందని, మరియు, గాయాల స్వభావము పై క్లెయిమ్ చేసినట్లుగా ఇచ్చుటకు బదులుగా చాలా స్వల్ప మొత్తము ఇచ్చినట్లు, నొప్పి, బాధపడుట పొందిన చికిత్స, దానికి జరిగిన వ్యయము, అందువలన కోరినట్లుగా, పెంచుట ద్వారా, పూర్తి పరిహారమును ఇచ్చుట ద్వారా అప్పీలును అనుకూలముగా పరిష్కరించ వలెనని సంగ్రహంగా అప్పీలులోని ఆధారములలో ప్రతివాదన.

---

[1] 2001 (1) ALT 495 DB
[2] 1992 (2)ALT 155
[3] (2011)(4) ALD 804

4. అప్పీలులో ప్రస్తుతం పరిశీలనకు వచ్చు ముఖ్యాంశములు :

1. 1. ట్రిబ్యునల్ ప్రధానము చేసిన నష్టపరిహారము న్యాయమైనదేనా మరియు అప్పీలులో సవాలు చేయబడిన అవార్డు విషయంలో ఈ కోర్టు కలుగ చేసుకొనవచ్చునా? అలా ఐతే న్యాయమైన నష్టపరిహారము కొరకు ఎంత నష్టపరిహారము పెంచవలెను? మరియు ఎంత శాతము వడ్డీతో పరిహారమును పెంచవలెను?

*2.* 2. ఏ ఫలితముగా ఉండాలి ?

**అంశము –1:–**

5. తేది.12–11–2002న, ఎక్స్ బిట్.బి1 పాలసితో కవరై రెండవ ప్రతివాదితో భీమా చేయబడిన, మొదటి ప్రతివాదికి చెందిన నేరవాహనము (నెం.ఏపి.28 యు 6009) లారీ డ్రైవరు యొక్క దురుసు, నిర్లక్ష్యంగా నడుపుటలో, క్లెయిమెంటు శ్రీమతి దస్లీ భర్త: ఎస్.రాములు,వయస్సు 41సం,,లు, వృత్తి కూలీ కాలి నడకన భర్తతో కలసి వెళుతున్నప్పుడు ఎదురు దశగా వచ్చి, ఢీకొనగా, ఆమె పొత్తి కడుపుపై గట్టిగా గాయపడినది (ఎక్స్ బిట్ .ఎ3, వైద్య ధ్రువపత్రము), ఇది నేర.సంఖ్య. 192/2002, సెక్షన్ 337 ఐ.పి.సి. ఎక్స్ బిట్ .ఎ–1 ప్రధమ సమాచార పత్రము ద్వారా మరియు ఎక్స్ బిట్ .ఎ–2 చార్జిషీటు అను కేసులోని వాస్తవములు ట్రిబ్యునల్ ముందు నిరూపించబడుట వలన, ఈ అప్పీలులో వివాదములో లేవు.క్లెయిమ్ దారు పి.డబ్ల్యు–1 సాక్ష్యము ప్రకారము, ఆమె రూ.7000/– ( ఏడు వేల రూపాయలు మాత్రమే) చికిత్స నిమిత్తము, ఖర్చు చేసినట్లు మరియు రూ.5850/– (ఐదువేల ఎనిమిది వందల యాభై రూపాయలు మాత్రమే) ఎక్స్. బిట్. ఎ8 లో కొన్ని రసీదులు దాఖలు చేసినది. ఏది ఏమైనప్పటికీ, ఇ.ఎక్స్.ఎ–4తో చదువబడు ఇ.ఎక్స్.ఎ–3లో వివరించిన , పి.డబ్ల్యు–1

కు తగిలిన గాయములు చిన్నవని, గౌరవ ట్రిబ్యునల్ అధ్యక్షుడు, అన్నీ కలుపుకుని రూ.8,100/- (ఎనిమిది వేల వంద రూపాయలు మాత్రమే) ప్రతివాదులు 1 మరియు 2లుకు వ్యతిరేకంగా, సంయుక్తంగా, అవార్డు నొసగిరి.

6. ఇవ్వబడిన పరిహారము అన్యాయమైన, అసంజసమైనదనియు, అటువంటి తక్కువ మొత్తాన్ని ఇవ్వడాన్ని తప్పు పట్టింది, ఇ.ఎక్స్.ఎ-3లో సూచించిన గాయాల స్వభావము, మరియు పి.డబ్ల్యు-1 సాక్ష్యము వలన నిరూపితములు, మరియు ఎముక విరుగుటతో పాటు గాయాల స్వభావము, దాని వలన నొప్పి మరియు బాధననుభవించుట, కావల్సిన చికిత్స కొరకు మరియు సంపాదన కోల్పోవుట, ఇ.ఎక్స్.ఎ-8 బిల్లులు, ఏర్పాటు చేయబడిన సూత్రం యొక్క గుణకం పద్ధతిని వర్తింప చేయుటకు శాశ్వత వైకల్యం లేనప్పటికీ, అనునది అప్పీలులోని ఆధారములను మద్ధతుగా, హక్కుదారుని గౌరవ న్యాయవాది యొక్క ప్రతివాదన.

7. నిర్ణయము తీసుకొనే ముందు కేసులోని మూలవాస్తవములలో ఏది న్యాయమైన పరిహారము, పరిపూర్ణమైన పరిహారము సాధ్యము కాదని పేర్కొనుట సముచితము మరియు ఛిద్రమైపోయిన మరియు విచ్ఛిన్నమైన శరీరమును గానీ, లేక ఎముక ఛత్రమును గాని, యధాస్థితికి తెచ్చుట లేక అనుభవించిన నొప్పికి ఉపశమనము ఇవ్వజాలమని లార్డ్ మోరిస్ పేర్కొనెను.వార్డ్ మరియు జేమ్స్4 వ్యక్తిగత గాయముల కేసులలో నష్టపరిహారాన్ని ఇచ్చుట ప్రాధమికంగా అనుభవము

నుండి మరియు పోల్చదగిన కేసులలో అవార్డుల నుండి పొందిన **సాంప్రదాయక అంకెల నుండి**[4] పొందునని లార్డ్ డెన్నింగ్ గమనించినారు.అందువలన అవయమును కోల్పోయిన లేక శ్వాశత అశక్తత లేక వైకల్యము కల్గియున్న కేసులలో బాధితునకు నిర్ధిష్ట నిశ్చయముతో ఎటువంటి కూర్పుతో కూడినది సరిపోవునని పేర్కొనుట కష్టతరమైనది.వ్యక్తి అవయవము కోల్పోవుట లేక దాని యొక్క శ్వాశత వైకల్యమును గానీ డబ్బుతో కొలవజాలము మరియు డబ్బుతో మార్చజాలము.బాధితునకు లేక హఠాన్మరణము వలన ఆయన లేక ఆమె యొక్క చట్టబద్ధమైన వారసులను కల్గిన కష్టమును తగ్గించుటే దీని ఉద్ధేశ్యము. ఇవ్వబడిన పరిహారము చాలినంతగా లేకపోవుట గాని అసమంజసమైనదిగా గాని అతి హెచ్చుగా గాని తక్కువగా గాని ఉండరాదు.మానవ ప్రాణము యొక్క విలువను లేక అవయము లేక బాధను గాని కొలుచుటకు ఖచ్చితమైన , ఒకే విధమైన నిబంధన ఉండదు మరియు ఖచ్చితమైన లెక్కింపు ద్వారా, నష్టము ఊహించలేము, ప్రతి ఒక్క కేసు యొక్క వాస్తవములు మరియు పరిస్థితులపై పొందవల్సియున్న నష్ట పరిహారము ఆధారపడి యుండును.నష్టపరిహారము అంచనావేయుట ఎన్నడూ ఖచ్చితమైన ప్రమాణము కాదనీ, ఇది తప్పని సరిగాఆచరణాత్మకమైనదని,చార్లీ రెడ్ హౌస్ క్రెడిట్ మరియు టాల్లీ5లో,అఫ్ జాన్ ఎల్.జె. వ్యాఖ్యానించెను.ఫ్యారీ మరియు క్లేవర్6 లోని లార్డ్ మోరిస్, నొప్పి కోసం మరియు శారీరక పరిణామాలను డబ్బుతో భర్తీ చేయుట కొన్ని అంచనాలు లేకుండా చాలా కష్టమని, అయితే డబ్బును మానవ బాధలుతో వ్యక్తిగత నష్టముతో సమానం చేయుట అసాధ్యమైనప్పటికీ ఆర్థిక అంచనావేయుట

[4] 1965(1) A11. E.R-563

కన్నా ఇతర ప్రక్రియను రూపాదించలేమని గమనించినారు.ప్రమాదముల కేసులలో ట్రిబ్యునల్ లేక ఒక కోర్టు పరిహారము మొత్తమును నిర్ణయించుటకు, దాని స్వభావములోనే, అందు కొంత అంచనా ప్రక్రియ, **కొంత ఊహాధార పరిగణన కలిగిన వైకల్య స్వభావముతో**[5] కూడిన కొంత, సానుభూతితో ఉండవలెననిఆర్.డి హట్టంగడి మరియు పేస్ట్ కంట్రోల్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్7 లో పేరా 12 సుప్రీం కోర్టు పేర్కొనినది.కానీ, పైన పేర్కొన్న అన్ని **అంశములను, లక్ష్య పూర్వక ప్రమాణముతో**[6] చూడవలెను. మరణము సంభవించినచో, అందరు క్లెయిమ్ దారుల యొక్క జీవనాధారము మరియు ఎస్టేట్, పోషణ, మార్గదర్శకత, ప్రేమ మరియు అనురాగము, ప్రత్యేకంగా చిన్న పిల్లలు, భార్య, సహచర్యము కోల్పోవుట రవాణా, మరియు అంత్యక్రియలవ్యయములు మొదలగునవి పరిశీలించవలెను; మరియు గాయపడిన సందర్భములో గాయముల స్వభావము, నొప్పి మరియు బాధ అనుభవించుట, సంపాదన కోల్పోవుట, మరియు ప్రత్యేకముగా ఏవిధమైన వైకల్యము మరియు తగిలిన గాయముల వలన వచ్చు వ్యయము మరియు తీసుకోవల్సిన వైద్య స్వభావము **వంటి వాహన ప్రమాద కేసులలో కూడా పరిస్థితులమొత్తమును పరిశీలించుట**[7] ద్వారా, అంచనా వేయవల్సియుండును.

8. పైన పేర్కొన్న న్యాయపరమైన స్థితి నుండి, వాస్తవ మూలమునకు వచ్చినట్లయితే, ఇ.ఎక్స్.ఏ–3 వైద్య ధృవీకరణ పత్రములు ప్రకారం, క్లెయిమ్ దారునికి తగిలిన నాలుగు గాయములను

---

[5] 1963(2) All.E.R-432

[6] 1969(1)A11.E.R –555

[7] 1995 ACJ 366(SC)-CA Nos.1799 &1800 of 1989 with SLP(Civil) 4586 of 1989

మరియు చికిత్స కాలములో ఆదాయము కోల్పోవుటను పరిగణించుచూ ట్రిబ్యునల్ పరిహారముగా ఇచ్చిన రూ.8100/- తక్కువ మరియు అన్యాయమైనది.ఇ.ఎక్స్.ఏ-4 ప్రైవేట్ ఆసుపత్రి డిశ్చార్జ్ సమ్మరీ తో చదువబడు ఎక్స్ బిట్.ఎ-3 చికిత్స ధృవీకరణ పత్రముల ప్రకారము రికార్డును, పరిశీలించిన మీదట మరియు పొత్తికడుపులో మొద్దుబారిన గాయముతో క్లెయిమ్ దారు-అప్పీలుదారు 5 రోజులపాటు ఆసుపత్రితో చికిత్స పొందెనని పరిగణించెను. అన్నీ కలిపి, విడుదల బిల్లు రూ.3,820/-గా ఇఎక్స్-5; సుమారు రూ.3000/-లు కొరకు వైద్య బిల్లులు ఇ.ఎక్స్.ఎ-8 క్లెయిమ్ దారుని సాక్ష్యము మొత్తము మీద తను రూ.14,856/- (పదునాల్గు వేల ఎనిమిది వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే) వ్యయమైనట్లు, వీటిలో ఆమె చికిత్స కొరకు సాయిమణి నర్సింగ్ హోమ్ లో రూ.7,800/- ఖర్చుపెట్టిన విషయంలో ఎటువంటి సందేహం లేదు, దీనిని ట్రిబ్యునల్ సరిగానే నమ్మలేదు.ఏది ఏమైనా, ఇ.ఎక్స్.ఎ-5 మరియుఇ.ఎక్స్.ఎ-8లుగా ఉన్నమందు చీటీల ద్వారా బలపర్చబడిన ఇతర బిల్లులు రూ.7000/- (ఏడువేల రూపాయలు మాత్రమే) కాగా, రవాణా ఖర్చులు, గాయమునకు పరిహారము, దాని వలన నొప్పి మరియు బాధపడుట, ఆదాయము కోల్పోవుట, చికిత్స కాలంలో ఏమైనా ఉన్నట్లయితే దీని కూడా పరిగణనలోనికి తీసుకొనవలెను.

9. పైన పేర్కొన్న వాటికి సంబంధించి, క్లెయిమ్ దారునికి తగిలిన గాయాన్ని పరిగణించుట ద్వారా, చికిత్స కొరకు రూ.6000/- ఖర్చు, మరియు రూ.7000/- వైద్య ఖర్చులు, ఆదాయములో నష్టం, రవాణా ఖర్చులు, మరియు రూ.2000/- అటెండెంటు ఛార్జీలు, పొత్తికడుపు

మీద మొద్దుబారిన గాయము మొత్తము మీద రూ.15,000/- న్యాయమైన సహేతుకమైన పరిహారము. వడ్డీ శాతము విషయమునకు వచ్చినట్లయితే ట్రిబ్యునల్ ఇచ్చిన 9% వడ్డీ వివాదము కానప్పటికీ,టిఎన్. ట్రాన్స్ పోర్ట్ కార్పోరేషన్ మరియు రాజా ప్రియ8,సరళవర్మ మరియు ఢిల్లీ ట్రాన్స్ పోర్ట్ కార్పోరేషన్9లలో స్థిర పడిన చట్టములోని ప్రతిపాదన మరియు రాజేష్ మరియు రణబీర్ సింగ్10 లో సుప్రీం కోర్టు తాజా వ్యక్తీకరణ రీత్యా, ట్రిబ్యునల్ ఇచ్చిన అవార్డు నందలి సంవత్సరిక వడ్డీని 9% నుండి మార్పు చేయుట మరియు తగ్గించు ద్వారా సంవత్సరమునకు 7½గా ఇవ్వబడినది. ఆ ప్రకారంగా, తీర్మానించవల్సిన అంశము-1కి సమాధానము ఇవ్వబడినది. [8][9][10]

**అంశము-2**

10. ఫలితముగా, పరిహారం ప్రమాణముపై ట్రిబ్యునల్ అవార్డును రూ.8100/- (ఎనిమిదివేల ఒక వంద మాత్రమే) నుండి రూ.15000/-(పది హేను వేల రూపాయలను మాత్రమే) పెంచుట ద్వారా అప్పీలు పాక్షికంగా అనుకూలంగా పరిష్కరించబడుతున్నది. పిటిషన్ తేది నుండి (ఎం.వి.ఒ.పి.) నోటీసుతో, 7½%సంవత్సరానికివడ్డీతో నెరవేరు/జమ వరకు,కలసియుండి విడివిడిగా పరిహారమ చెల్లించుబాధ్యులుగా ప్రతివాదులు 1 మరియు 2లు పేర్కొనిన మొత్తమును

[8](2005) 6 SCC 236
[9]2009 ACJ 1298
[10]2013(4)ALT 35(SC)

వడ్డీతో సహా నేటి నుండి ఒక నెల లోపల జమ చేయవలెనని ఆదేశించిబడినారు, విఫలమైన ఎడల, హక్కుదారుడు అమలు పరిచి పొందవచ్చును.  అటువంటి జమ, లేక అమలు మరియు పిదప , దానిని క్లెయిమ్ దారుడు తీసుకొనుటకు  అనుమతించబడెను.ఈ అప్పీలులో ఖర్చుల  కొరకు ఎటువంటి ఉత్తర్వు లేదు.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

**డా. బి. శివ శంకర రావు, న్యాయమూర్తి.**

**తేదీ: 29-10-2013**

**గమనిక : ఎల్.ఆర్. కాపీని గుర్తించవలెను.**